WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 320 మంగళవారం 31-3-2026 | పేజీలు : 4 | వెల : 5-00

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

- కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్
- ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి
- వట్టినాగులపల్లిలో బాధితులకు కెటిఆర్ పరామర్శ
- అండగా ఉంటామని హామీ



హైదరాబాద్,మార్చి30 నవతరం

సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 2లో



## ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం

976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీ
నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు
ప్రయాణికుల భద్రత కోసమే అన్న మంత్రి రాంప్రసాద్

అమరావతి,మార్చి30నవతరం

ఏపీలో రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా రవాణ శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా.. ఓవర్ లోడ్‌తో నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాలు, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను

మిగతా 2లో

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం



- త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికి రావాలి
- మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్

2లో



# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన
- నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం

హైదరాబాద్,నవతరం

ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు.

- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

- ప్రజలు ఆందోళనకు గురి కావద్దు
- ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా
- పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



2లో

## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- డిఎంకె పాలనలో
- ప్రజలకు రక్షణ లేదని విమర్శలు
404 కోట్ల
- స్థిరచరాస్థులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు



2లో



# జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

- వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి
- గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

## జీవన్ రెడ్డి పార్టీని వీడడం బాధాకరం

లోక్‌భవన్‌లో మహాస్టమి వేడుకలు
శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ
పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు



మిగతా 2లో

హైదరాబాద్,నవతరం

శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.

# జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

హైదరాబాద్,మార్చి30 జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు.

స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్య క్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు.

వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## జీవన్ రెడ్డి పార్టీని వీడడం బాధాకరం

గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను,ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్


చెన్నై,మార్చి30 తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.ప్రజలకు తాను అబద్ధాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !



ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు..దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు..
తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం




వాషింగ్టన్,మార్చి30 ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది
. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ఎ÷-లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం' అని హెచ్చరించారు.

## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

హైదరాబాద్,మార్చి26:రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు.

బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

## అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు ఊరట

రాజమహేంద్రవరం,మార్చి30 వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు జిల్లా కోర్టులో ఊరట లభించింది. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో లక్ష్మీదుర్గపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను న్యాయస్థానం రద్దు చేసింది. 15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని.. పాస్ పోర్ట్ స్వాధీనం చేయాలని లక్ష్మీకి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. ఈ సందర్భంగా డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల రక్షణపై కాకినాడ జిల్లా ఎస్పీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించింది. తనపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని లక్ష్మి ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆమె అభ్యర్థనపై సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తీర్పు వెలువరించారు.అయితే, తీర్పు అనంతరం డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబం తరఫు న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'నాన్ బెయిలబుల్ వారెంట్ రీకాల్ చేసినంత మాత్రాన కేసు బలహీన పడినట్లు కాదు. మా న్యాయపోరాటం ఆగదు. నిందితులు తప్పించుకోలేరు, శిక్ష తప్పదు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నారు. నవంబర్ 30లోగా కేసు విచారణ పూర్తై తీర్పు వస్తుంది. నాన్ బెయిలబుల్ వారెంట్ రద్దు తప్పుడు సంకేతాలు తీసుకువెళ్తుంది. హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ పాత్రపై ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

## మౌనిక శరీర భాగాలు స్వాధీనం

**సీన్ ర ఈకన్‌స్ట్రక్షన్‌లో రవీంద్రపై స్థానికుల దాడి**

విశాఖపట్టణం,మార్చి30 విశాఖ గాజువాక హత్య కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. డబ్బుల కోసం ప్రియురాలు వేధిస్తోందని మౌనిక అనే మహిళను నిందితుడు రవీంద్ర అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా చేసి సగం ఫ్రిజ్‌లో మిగతా భాగం మూట కట్టి ఇంట్లోనే ఓ మూలన పెట్టాడు. అనంతరం పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోయాడు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకోగా రెండు తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై పోలీసులు, క్లూస్ , ఫోరెన్సిక్ టీమ్‌లు వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు రవీంద్ర ఇంటినుంచి శరీర భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. సంచులు, కత్తులను కూడా స్వాధీనం చేస్తున్నారు. అయితే, ఈ కేసులో తాజాగా మరో కీలక ట్విస్ట్ చోటు చేసుకుంది. సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఘటనా స్థలానికి నిందితుడు రవీంద్రను పోలీసులు తీసుకెళ్లారు. అక్కడే ఉన్న మౌనిక కుటుంబసభ్యులు, బంధువులు ఆగ్రహానికి గురయ్యారు. పోలీసుల అదుపులో ఉన్నా అతనిపై దాడికి పాల్పడ్డారు. స్థానిక అపా÷-టం÷-మెంట్ వాసులు సైతం రవీంద్రపై దాడి చేశారు. దీంతో అక్కడ ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వారిని నిలువరించేందుకు ప్రయత్నించినా బాధితులు ఆవేదనతో రెచ్చిపోయారు. చివరికి పోలీసులు సర్దిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.


# ఊట్లపల్లిలో నిప్పుల కుంపటి


- నల్లపాడులో పొగాకు బ్యారన్ దగ్ధం
- జనారణ్యంలో నిప్పుల కుంపటి.. తృటిలో తప్పిన పెను ప్రమాదం
- నిబంధనలు బ్యారెన్లకే,, రైతులకు కాదా?
- నిబంధనల ప్రకారం పొగాకు బ్యారెన్లు ఊరి నడిబొడ్డున ఉండకూడదు
- ట్రేడ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ తప్పనిసరి
- బ్యారన్లకు కమర్షియల్ క్యాటగిరి కింద ప్రత్యేక విద్యుత్ మీటర్లు ఉండాలి
- ప్రమాద బీమా పొందాలంటే పంచాయితీకి పన్నులు కట్టాల్సిందే











నవతరం ప్రతినిధి: ఖమ్మం భద్రాద్రి జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నల్లబాడు గ్రామంలో ఒక పొగాకు బ్యారన్ నిప్పుకు ఆహుతై బూడిదగా మారింది. ఊరి నడిబొడ్డున ఉన్న బ్యారన్‌లో మంటలు ఎగసిపడటంతో గ్రామస్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఫైర్ ఇంజన్ సకాలంలో చేరుకుని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

నివాసాల మధ్య నిప్పుల కొలిమి.. నిబంధనలు బ్యారంలకేనా రైతులకు కాదా?ముప్పులో సామాన్యుల ప్రాణాలు.నల్లబాడులో జరిగిన ఈ సంఘటన బ్యారన్ల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. నిబంధనల ప్రకారం పొగాకు బ్యారన్లు జనావాసాలకు దూరంగా ఉండాలి. కానీ, ఇక్కడ ఊరి మధ్యలోనే బ్యారన్లను నిర్వహించడం వల్ల తీవ్ర ముప్పు పొంచి ఉంది.

ఇళ్లకు పాకే ప్రమాదం: బ్యారన్ తగులబడినప్పుడు మంటల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. చుట్టుపక్కల ఇళ్లు కలిసిపోయి ఉండటం వల్ల, గాలి మళ్లినా లేదా మంటలు వ్యాపించినా సామాన్య ప్రజల నివాసాలు కూడా తగులబడే ప్రమాదం ఉంది. పొగాకు బ్యారన్ నిర్వహణకు సంబంధించి కఠినమైన ప్రభుత్వ నియమాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడంలేదని ఈ ప్రమాదం నిరూపిస్తోంది.

ప్రాణ నష్టం పొంచి ఉంది: ఊరి మధ్యలో ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పిల్లలు, వృద్ధులు బయట పడటం కష్టమవుతుంది. కేవలం ఆస్తి నష్టమే కాకుండా ప్రాణ నష్టం జరిగే అవకాశం కూడా మెండుగా ఉందినిబంధనలు గాలికొదిలేసిన నిర్వాహకులు అధికారులు ఏం చేస్తున్నారు?

బ్యారన్ నిర్వహణకు సంబంధించి కనీస జాగ్రత్తలు తీసుకోవడంలో రైతులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేకపోవడం: చాలా బ్యారన్లకు పంచాయతీ నుండి సరైన ట్రేడ్ లైసెన్సులు లేవు.

విద్యుత్ చౌర్యం ۵ షార్ట్ సర్క్యూట్: వీటికి ప్రత్యేక విద్యుత్ మీటర్లు ఉండాలి. గృహ కనెక్షన్ల ద్వారా లోడ్ పెరగడం వల్ల షార్ట్ సర్క్యూట్‌లు జరిగి ఇలాంటి అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

ఫైర్ సేఫ్టీ శూన్యం: అగ్నిమాపక పరికరాలు లేకపోవడం, ఇసుక బకెట్లు సిద్ధంగా ఉంచకపోవడం వల్లే చిన్న మంట పెద్దగా మారుతోంది.

పంచాయతీ పన్నుల ఎగవేత.. బాధ్యతారాహిత్యం. ఊట్లపల్లి పంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం బ్యారన్ల నిర్వాహకులు ఏళ్ల తరబడి పంచాయతీకి కట్టాల్సిన ఆస్తి పన్నులు, ఇతర రుసుములు చెల్లించడం లేదు. ఈ ఘటనపై ఊట్లపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్రామంలో ఉంటూ నిబంధనలు ఉల్లంఘిస్తూ, మరోవైపు గ్రామ అభివృద్ధికి సహకరించకపోవడం శోచనీయం. పన్నులు కట్టని యెడల భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా వచ్చే ఎలాంటి పరిహారానికైనా అడ్డంకులు ఎదురవుతాయని సిబ్బంది హెచ్చరిస్తున్నారు.

ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయాలంటే ఇవి తప్పనిసరి! నష్టపోయిన రైతు ఇన్సూరెన్స్ పొందాలంటే ఈ క్రింది నియమ నిబంధనలు పాటించి ఉండాలి:

నిబంధనల అమలు: బ్యారన్ అనుమతించబడిన దూరంలో ఉందా? లేదా? అనే అంశాన్ని భీమా సంస్థలు పరిశీలిస్తాయి.

అగ్నిమాపక ధ్రువీకరణ: ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి క్లియరెన్స్ రిపోర్ట్ ఉండాలి.

రికార్డులు: పంచాయతీ పన్ను రశీదులు, ట్రేడ్ లైసెన్స్ మరియు పోలీస్ ఎఫ్.ఐ.ఆర్ కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలి. పంచాయితీకి సకాలంలో పన్నులు కట్టిన రసీదులు ఉంటేనే క్లైము ప్రక్రియ సులభం అవుతుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జనావాసాల మధ్య ఉన్న బ్యారన్లను తరలించేలా చర్యలు తీసుకోవాలి. హీటింగ్ గొట్టాలు, పొగ గొట్టాలు నాణ్యమైనవి మాత్రమే వాడాలి. ఇలాంటి విషయాల్లో అధికారులు జోక్యం చేసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రైతులు తమ కష్టార్జితం బుద్ధి కాకుండా చూసుకోవాలంటే కేవలం లాభం కోసమే కాకుండా, ఊరి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, ఇప్పటికైనా అధికారులు స్పందించి జనావాసాల మధ్య ఉన్న బ్యాలపై చర్యలు తీసుకోవాలని, రైతులు నిబంధనలు పాటించేలా చూడాలని 'నవతరం' పత్రిక విజ్ఞప్తి చేస్తోంది.

# అక్రమ నిర్మాణంపై చర్యలేవి...?

- రోడ్డు కబ్జా చేసి భవన నిర్మాణం
- 60 గజాల కొనుగోలు, 75 గజాల్లో నిర్మాణం
- గాజులరామారం సర్కిల్ లో అధికారుల వింతపోకడ
- అక్రమ నిర్మాణం పై అంతప్రేమ ఎందుకు
- వార్తలు రాసినా మామూల్ల మత్తు వదలదా...?
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోరా...?




## అక్రమనిర్మాణానికి అడ్డుకట్ట పడేనా...?

- జీరో పర్మిషన్ తో భవన నిర్మాణం
- ప్రభుత్వ భూమిలో అనుమతులతో పనేంటంటున్న నిర్మాణదారుడు
- సర్కిల్ - 57 లో రెచ్చిపోతున్న భవననిర్మాణదారుడు
- రోడ్డును సైతం ఆక్రమించిన నిర్మాణదారుడు
- 60 గజాలు కొనుక్కుని 75 గజల్లో భవన నిర్మాణం
- బంద నవాజ్ బస్తీలో అనుమతులతో పని లేదా...?
- దేవేందర్ నగర్ వైపు కన్నెత్తి చూడని టౌన్ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ ఫిర్యాదులు








Date:-25/03/2026

To Deputy Commissor
The Respected Sir/Madam
Gajularamaram Circle -57 Gajula Ramaram

Subject: Complaint regarding obstruction to three-phase electricity connection and threatening behaviour

Area: Banda Nawaz Basti, Devender Nagar, Market Galli Road, Opposite MRO Office
(House numbers starting from 01-113/1/576 in this lane)

Respected Sir/Madam,

We would like to bring to your kind notice a serious issue in our locality regarding the installation of a three-phase electricity connection.

A person named Kalam and his brother are not allowing the concerned officials or workers to proceed with the connection work. They are threatening and scaring the people who visit the area to discuss or carry out the installation. There have also been instances where he has behaved violently and physically assaulted individuals.

Further, the same person is constructing a house which appears to be illegal and is causing obstruction and inconvenience to the residents of the locality. He is also threatening residents and not allowing the government electricity pole to be installed in the galli (lane).

Due to this situation, residents are facing difficulty in getting essential electricity services and are also feeling unsafe.

We kindly request you to look into this matter at the earliest, take necessary action against the individuals involved, and ensure that the three-phase electricity connection and pole installation work is completed without any further obstruction.

Thanking you.

Sincerely,

Buran 8323005782



కుత్బుల్లాపూర్, నవతరం: ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ఫీట్లు ముందుకు జరిగి రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడో ప్రబుద్ధుడు. ఇది గమనించిన బస్తీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా రెచ్చిపోతూ తననెవరేం చేయలేరు అంటూ ప్రగల్బాలు పలుకుతూ... జీరో నిర్మాణం కొనసాగిస్తున్నాడు సదరు అక్రమ నిర్మాణదారుడు. ఇదంతా కూడా బల్దియా సర్కిల్ 57లోని దేవేందర్ నగర్ బంద నవాజ్ బస్తీలోని ఓ బరితెగించిన నిర్మాణదారుడి కథ. జీరో అనుమతులతో ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్థుల భవన నిర్మాణానికి తెరలేపిన సదరు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుని, తగిన చర్యలు తీసుకోవాలని బస్తీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇంటి నిర్మాణం కొరకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా బురిడీ కొట్టిస్తూ... అటు మున్సిపల్ అధికారులను, ఇటు బస్తేవాసులను బురిడీ కొట్టిస్తూ... నేను లీగల్ అంటున్న సదరు అక్రమ నిర్మాణదారుడి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గాజులరామారం / కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పరిధిలోని సర్కిల్ – 57 లో అక్రమ నిర్మాణదారులు తమ సత్తా చాటుకుంటున్నారు. ఓవైపు ప్రభుత్వ భూమి... మరోవైపు బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు. ఇలా తమ ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నారు ఇక్కడి నిర్మాణదారులు. గత ప్రభుత్వం బంగారు తెలంగాణలో ఇక్కడి ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను సక్రమం చేసే దిశగా ఆలోచన చేసి 58, 59 జీవో కింద రెగ్యులరైజేషన్ కొరకు దరఖాస్తులు స్వీకరించింది. అందులో భాగంగానే కొందరికి 59 జీవో ప్రకారం రిజిస్ట్రేషన్ లు కూడా చేసింది. అలాంటి వారు ప్రభుత్వ నియమనిబంధనలను అనుసరించి పునర్నిర్మాణాలు చేసుజుంటున్నారు. కానీ అవేమీ లేకుండా ఇంకొందరు తమ గూండాగిరి తో... సంబంధిత అధికారులకు సవాలు విసురుతూ... మాకు ఎలాంటి అనుమతో పని లేదు, అసలు మా బస్తీలో ఎలాంటి అనుమతులు తీసుకోము అంటూ ప్రగల్బాలు పలుకుతూ... అసలే ప్రభుత్వ భూమి, నోటరీ పత్రాలు, అందులోనూ జీరో అనుమతులతో నిర్మాణం, అంతకు మించి 60 గజాల్లో పత్రాలు... 75 గజాల్లో నిర్మాణం... ఇలా అన్నింటినీ సవాలు చేస్తూ ఏకంగా నాలుగు అంతస్థుల భవన నిర్మాణానికి తెరలేపాడో నిర్మాణదారుడు. అతడికి అండదండలుగా ఓ రౌడీ తమ్ముడు... ఇలా ఓ వైపు అధికారులను, మరోవైపు బస్తీవాసులను భయందోళనకు గురిచేస్తూ... నిర్మాణం కొనసాగిస్తున్నాడు సదరు నిర్మాణదారుడు. ఇదే తంతు కొనసాగితే.. ఎవరికి వారు అందినకాడికి జాగాలు ఆక్రమించి తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే... ప్రభుత్వ ఖాజానాకు భారీ గండి పడే అవకాశం లేకపోలేదు. అప్పుడు ప్రభుత్వ చట్టాలతో కూడా పని ఉండదు. ఇప్పటికైనా స్థానిక రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ఇలాంటి అనుమతుల్లేని అక్రమ నిర్మాణాలు గాజులరామారం సర్కిల్ పరిధిలో ఎన్ని ఉన్నాయి, దేవేందర్ నగర్ పరిధిలో ఎన్ని ఉన్నాయో గుర్తించి వాటిని పూర్తిగా నేలమట్టం చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రత్యేకంగా బంద నవాజ్ బస్తీలో జీరో అనుమతులతో... ఏకంగా రేవంత్ రెడ్డి ప్రజాపాలనకే సవాల్ విసురుతున్న ఈ నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేయాలని బస్తీ ప్రజలు, ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు.


# వేసవి సెలవుల్లో అన్నీ బంద్





హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన వేసవి సెలవుల సమయంలో కళాశాలలు ఏ విధమైన రెగ్యులర్ క్లాసులు, ప్రత్యేక కోచింగ్ లేదా రెండవ సంవత్సరం బ్రిడ్జ్ కోర్సులు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ఎన్ఎస్‌యుఐ తరఫున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పిస్తూ, ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న కళాశాలలపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంసెట్ కోచింగ్ పేరుతో, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధం చేస్తున్నామనే నెపంతో, కొన్ని కళాశాలలు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు అవుట్‌గోయింగ్ విద్యార్థులను కూడా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం, చట్ట ఉల్లంఘన అవుతుంది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎన్ఎస్‌యుఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని అన్ని కళాశాలలకు గట్టిగా హెచ్చరిస్తున్నాము. వెంటనే స్పెషల్ క్లాసులను నిలిపివేయాలి. లేనిపక్షంలో, సంబంధిత కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు మరియు తెలంగాణ ప్రభుత్వ చట్టాల ప్రకారం కఠిన చర్యలు, లైసెన్స్ రద్దు సహా, తీసుకునేలా మేము పోరాటం కొనసాగిస్తామన్నారు.

# స్మృతి వనాన్ని కబ్జాల నుండి కాపాడండి


**హైడ్రా కు ఫిర్యాదు చేసిన దేవేందర్ నగర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రెసిడెంట్ షేక్ అఫ్జల్**




DEVENDER NAGAR CONGRESS PARTY COMMITTEE
# 01-113/1/466/1, Devender Nagar, Gajularamaram, Quthbullapur, Hyd-055.

ADVISOR: Sibghatullah Quadri
PRESIDENT: Afzal Shaik Cell: 9951131786
VICE PRESIDENT: Riyaz Khan, Riyasat Ali
GENERAL SECRECTRY: Mohd Aslam

గౌ॥శ్రీ॥ హైడ్రా కమీషనర్ గారికి,
తేది: 30-03-2026



కుత్బుల్లాపూర్ / హైదరాబాద్, నవతరం: గాజులరామారం సర్కిల్ – 57 పరిధి దేవేందర్ నగర్ లో గతంలో అయిదు ఎకరాల ప్రభుత్వ భూమి స్మృతి వనానికి కేటాయించారని, ప్రస్తుతం ఆ స్మృతి వనం కబ్జాదారుల కబంధ హస్తల్లో బంధీ అయిందని... స్మృతి వనానికి సంబందించిన ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక దేవేందర్ నగర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు షేక్ ఆఫ్జల్ సోమవారం నాడు హైడ్రా కమిషనర్ కు కాలనీవాసులతో కలిసి ఫిర్యాదు చేషాడు. ఈ సందర్భంగా ఆయన కబ్జాలు చేస్తున్నవారు బుర్గరాజు, ఇబ్రహీం, అభిద్, శ్యామ్ అంటూ తన ఫిర్యాదులో పేర్కొంటూ స్మృతి వనానికి చెందిన భూములను కాపాడుటకు సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. తద్వారా స్మృతి వనం అభివృద్ధికి పాటుపడొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి

**సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం**




కుత్బుల్లాపూర్, నవతరం: బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ – 103, 109 ప్రభుత్వ స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా ప్రజావానిలో పాల్గొని అడిషనల్ కలెక్టర్ విజేయంద్ర రెడ్డి కీ వినతిపత్రం ఇచ్చారు సీపీఐ నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ –103 ప్రభుత్వ స్థలంలో తప్పు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అనిఅన్నారు. అలాగే నిజాంపేట్ సర్వే నెంబర్ – 109 ప్రభుత్వ స్థలంలో కొంత స్థలం కబ్జా చేసి తప్పుడు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అని అన్నారు . పై వాటి మున్సిపల్ పర్మిషన్ లేకుండా అదునపు అంతస్థులు ఎలాంటి పర్మిషన్ లేకుండా కడుతున్నారు అని వారు గుర్తు చేశారు .కనుక పై అక్రమ నిర్మాణాలను పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్రర్ ప్రసాద్, సుజాత, రమ దేవి, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి తరిమేయరని గ్యారంటీ ఏమిటి?

- రాజధానుల వికేంద్రీకరణ జగన్ నిర్ణయం ముందు చూపే!
- అన్ని ప్రాంతాలకు సంపద సమానంగా పంపిణీ చేస్తే..
- శ్రీకాకుళం జిల్లా ఎందుకు వెనుకబడింది?
- దూర దృష్టితోనే ఓడరేవుల నిర్మాణంపై వైయస్ జగన్ దృష్టి సారించారు
- మూలపేట పోర్టు మేమే తెచ్చామని కేంద్రమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతారా?
- ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తే.. ప్రజలే తరిమికొట్టే రోజులు వస్తాయి
- పలాసలో కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, మూలపేట పోర్టు, 700 కోట్లతో ఉద్దానానికి తాగునీరు ప్రాజెక్టు , భోగాపురం విమానాశ్రయం తెచ్చిన ఘనత వైయస్ జగన్ దే
- కీర్తి చోరీ కి పెట్టింది పేరు కింజరాపు కుటుంబీకులే
- జగనన్నకు మంచి పేరు వస్తుందని చెప్పి మూలపేట పోర్టు నిర్మాణం పూర్తి చేయలేదు
- రాష్ట్ర విభజనకు మేము వ్యతిరేకం కాదని నాడు ఎర్రన్నాయుడు కేంద్రానికి లేఖ ఇచ్చారు
- మూలపేట పోర్టు నిర్మాణం పూర్తయ్యేదాకా పోరాటం వైఎస్ఆర్సిపి పోరాటం కొనసాగిస్తుంది
- మూలపేట పోర్టుకు పోదాం పద కార్యక్రమంలో కూటమి
- నిప్పులు జరిగిన రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన, డాక్టర్ అప్పలరాజు
- జన సాగరంగా మారిన మూలపేట సభా వేదిక
- ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు
- మూలపేట పోర్టు రహదారులపై భారీగా పోలీస్ బలగాలు మోహరింపు
- మండుటెండను లెక్కచేయకుండా మూలపేట సభకు వేలాది మంది వైసీపీ శ్రేణులు హాజరు

టెక్కలి, నవతరం:నాడు రాష్ట్ర అభివృద్ధి లో భాగంగా నాలుగు పోర్టులు నిర్మాణానికి శ్రీకారం చుట్టి, అందరూ వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు శంకుస్థాపన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసి, దాదాపు 70 శాతం పనులు చేపట్టినప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారం దలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా గాని వైయస్ జగన్ కు మంచి పేరు వస్తుందని చెప్పి ఓటు నిర్మాణం పూర్తి చేయకుండా కాలక్షేపం చేస్తూ, మేమే పోర్టు అభివృద్ధి చేశామంటూ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వైయస్సార్సీపి సోమవారం ' మూలపేట పోర్టుకు పోదాం పద ' కార్యక్రమానికి ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి వేలాదిమంది వైయస్సార్సీపీ ముఖ్య నేతలు కార్యకర్తలు తరలి రావడంతో, సంతబొమ్మాలి మండలం మూలపేట - నౌపడ జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదిక జన సంద్రంగా మారింది. వైయస్సార్సీపి టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్ నేతృత్వంలో జరిగిన సభకు జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ అధ్యక్షత వహించారు. తొలుత దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సభను ఉద్దేశించి రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో అన్ని ప్రాంతాలకు ప్రభుత్వ సంపద సమానంగా పంపిణీ చేయవలసి ఉందని, రాజ్యాంగం చెప్పినప్పటికీ, కూటమి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలను పూర్తిగా విస్మరించి, కేవలం రాజధాని అమరావతి అంటూ లక్షరాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని, పరిపాలన గాలికి వదిలేసిందని ఆయన ధ్వజమెత్తారు. నాడు ముందు చూపుతోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికార వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానులు ప్రతిపాదన చేశారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే, భవిష్యత్తులో ఆర్థిక అసమానతలు ఏర్పడి, రాజధాని అమరావతి నుంచి తమ ఉత్తరాంధ్ర ప్రాంత వాసులను గెంటివేయురని గ్యారంటీ ఏమిటని ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పరిపాలించిన చంద్రబాబు నాయుడు వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాన్ని ఎంత మేర అభివృద్ధి చేసినారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా దిగజారి మూలపేట పోర్టు మేమే తెచ్చామని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. రెండేళ్ల కాలంలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి గాని శ్రీకాకుళం జిల్లాకు గాని ఏమీ చేయలేదని చెప్పడానికి సొంత పార్టీలోనే తెలుగు తమ్ముళ్లు సైతం నిరాశ చెందుతున్నా రన్నారు. వైయస్సార్సీపి హయంలోనే 30 లక్షల ఇల్లులు నిరుపేదలకు ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఒక్క పేదవాడికైనా ఇల్లు ఇచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాను అన్ని విధాలుగా మోసం చేస్తున్న కూటమి పాలకులకు బుద్ధి చెప్పాలని.. మనం మౌనంగా ఉంటే మన జిల్లా అభివృద్ధిని పట్టించుకోని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టిడిపికి ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడుతున్నాయి అన్నారు. టిడిపి ఎమ్మెల్యేలు రాక్షసుల వలె దాడులు చేస్తున్నారని, దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ధర్మాన ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూలపేట పోర్టు పెండింగ్ పనులు తక్షణమే పూజ చేయాలని, వంశధార నదిపై రెండు ఉద్దేశం నిర్మాణానికి నేరేడు వద్ద బ్యారేజీ నిర్మాణానికిచొరవ చూపాలన్నారు. కూటమి పాలకులు కళ్ళు తెరవకపోతే, తామే ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలు వెల్లడించి పోరాటాలు మరింత ఉద్ధృతం చేస్తామని ధర్మాన ప్రసాదరావు హెచ్చరించారు. ఈ సభలో వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, మూలపేట వాడరేవు అభివృద్ధి ఒక ప్రాంతానికి సంబంధించింది కాదని, రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందే విధంగా నాడు వైయస్ జగన్ దూర దృష్టితో ఈ పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టేరన్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భోగాపురం ఎయిర్ పోర్టుకు వెళ్లి రీల్స్ తీసుకుని వస్తున్నారన్నారు. కోర్టుని ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికి మూలపేటలో సభ పెట్టడానికి వచ్చామన్నారు. మూలపేట ఓడరేవు నిర్మాణానికి కింజరాపు కుటుంబీకులు అడ్డంకులు సృష్టించడానికి, కాంట్రాక్టర్ తో ఇంకా కమీషన్ సెట్టింగ్ కుదరకపోవడం వల్ల జాప్యం జరుగుతుందని బొత్స సత్యనారాయణ వ్యంగ్యంగా మాట్లాడారు. భోగాపురం విమానశ్రయం,

పలాసలో కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, 700 కోట్ల రూపాయలతో



ఉద్దాన ప్రాంతానికి శుద్ధిచేసిన త్రాగునీరు ప్రాజెక్ట్ నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిర్మించినవి కూటమి పాలకులకు కనిపించడం లేదా అని ఆయన ఎద్దేవా చేశారు. అసలు రాష్ట్ర విభజనకు మేము వ్యతిరేకం కాదని కింజరాపు ఎర్రం నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ సభలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ, కీర్తి చోరీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు చేయడం సిగ్గుచేటు అన్నారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా పోర్టు నిర్మాణం గురించి హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని ఆయన గుర్తు చేశారు. నా చిన్నతనం నుంచి కింజరాపు ఎర్రం నాయుడు, తర్వాత కింజరాపు అచ్చం నాయుడు భావనపాడు పోర్టు నిర్మిస్తామంటూ మాటలు చెప్పడమే తప్ప ఏనాడు పోర్టు నిర్మాణం గురించి ఆలోచన చేయలేదని ఆయన విమర్శించారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగుతున్న కింజరాపు కుటుంబీకులు శ్రీకాకుళం జిల్లాకు తీసుకువచ్చిన ఒక్క ప్రాజెక్టు గురించి చెప్పాలని, అలాగే చంద్రబాబు శ్రీకాకుళం జిల్లాకు ఏం చేశా రో చెప్పాలని డాక్టర్ అప్పలరాజు సవాల్ చేశారు. ఉత్తరాంధ్ర ప్రజలను ఓటు బ్యాంకుగా చంద్రబాబు వాడుకున్నారే తప్ప, ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో గాని, వలసలను అరికట్టడంలో గాని ఏమీ చేయలేకపోయారని ఆయన మండిపడ్డారు. మూలపేట పోర్టు దశాబ్దాల కలని, ప్రజల కలను వైయస్ జగన్ నిజం చేశారని, దాదాపు 70 శాతం పనులు పూర్తికాబడ్డాయని, 30 శాతం పనులు పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అధికారంలోకి ఉందన్నారు. రెండేళ్ల కాలంలోనే ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, అయితే ప్రజలను మరింత చైతన్యవంతం చేసేందుకు వైయస్సార్సీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్రకు చెందిన వైఎస్ఆర్సిపి నేతలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ నర్తు రామారావు, విశాఖ జిల్లాకు చెందిన కేకే రాజు, బూడిద ముత్యాల నాయుడు, కుంభ రవికుమార్, కన్నబాబు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి. విజయ సాయిరాజ్, రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పవాణి, రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైఎస్ఆర్సిపి ఇచ్చాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్,



సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉలాలభారతి దివ్య, వైయస్సార్సీపి యువజన నేతలు ధర్మాన కృష్ణ చైతన్య , ధర్మాన రామ్మోహన్ నాయుడు, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మాన దాస్, వైయస్సార్సీపి కమిటీ మండల అధ్యక్షులు కడియాల ప్రకాష్ యాదవ్,

పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు, ఇచ్చాపురం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, సోంపేట జడ్పిటిసి తడక జోగారావు, మందస మండల వైసీపీ నేతలు అందాల శేషగిరి, సొర్ర ఢిల్లేశ్వర్ రావు, సేనాపతి కిషోర్, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగసాయి కృష్ణ యాదవ్, వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైయస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గురునాథ్, పైల చిట్టి, కొర్ల శిరీష, పివి సతీష్, శిష్టు గోపి, అంతవరకు సూరిబాబు, కింతలి ధర్మారావుతదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో 'పేపర్' రాజకీయం

- *అశ్వారావుపేటలో అక్రమ నిర్మాణాల గుట్టురట్టు*
- *నిబంధనలు గాలికే.. ఖజానాకు కన్నం*
- *పరిశ్రమ ముసుగులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు పన్నుల ఎగవేత పై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ ఉందా?*
- *ఎపర్ బోర్డుకు ఉత్తరాన వెలసిన మూడంతస్తుల భవనానికి గతంలో పంచాయతీ అనుమతులు పొందారా?*
- *ఈ భవనం పరిశ్రమ అవసరాల కోసమా? కమర్షియల్ వాడకానికా?*
- *పట్టణ ప్రగతి కార్యక్రమాలకు ఈ సంస్థ ఎంత సహకరించింది?*
- *మున్సిపల్ కమిషనర్,, మీరేమంటారు?*

నవతరం ప్రతినిధి: ఖమ్మం భద్రాద్రి జిల్లా

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత సామాన్యుడిపై పన్నుల భారం పెరుగుతుంటే, బడా పరిశ్రమలు మాత్రం నిబంధనలను చుట్టచుట్టేసి ఖజానాకు కన్నం వేస్తున్నాయి. ముఖ్యంగా అశ్వారావుపేటలోని శ్రీ లక్ష్మీ తులసి ఆగ్రో పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహారం ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. పరిశ్రమ ముసుగులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, పన్నుల ఎగవేతపై మున్సిపల్ అధికారులు కళ్ళున్నా చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అనుమతులు లేని అక్రమ కోటలు?:**

ఈ పేపర్ బోర్డుకు సరిగ్గా ఉత్తరాన వెలిసిన మూడు అంతస్తుల భవనం ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. కనీస సెట్ బ్యాక్ లు లేకుండా, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తుంగలో




తొక్కి నిర్మించిన ఈ భవనానికి అసలు అనుమతులు ఎవరిచ్చారు? గతంలో గ్రామ పంచాయతీ పాలనలో ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందారా? లేక అసలు అనుమతులే లేకుండానే ఈ 'అక్రమ కోట'ను నిర్మించారా? అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ భవనంలో భారీ సెల్లార్ కూడా ఉండటం, దానిని నిబంధనలకు విరుద్ధంగా వాడుతుండటం గమనార్హం.

**పరిశ్రమ ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం**

పరిశ్రమ అవసరాల కోసం నిర్మించినట్లు చెబుతున్న ఈ భవనం, ఇప్పుడు కమర్షియల్ హబ్ గా మారింది. పేపర్ బోర్డులో పనిచేసే కార్మికులకు, బయటి వ్యక్తులకు అద్దెకు ఇస్తూ భారీగా ఆదాయం గడిస్తున్నట్లు సమాచారం. నివాస గృహంగా అనుమతి పొంది, దానిని కమర్షియల్ గా వాడుతుంటే మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? దీనివల్ల మున్సిపాలిటీకి రావాల్సిన లక్షలాది రూపాయల ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్) నీళ్లపాలవుతోంది.

**అభివృద్ధికి 'మొండిచేయి'.. కాలుష్యానికి 'మొదటి చేయి'**

ఒక భారీ పరిశ్రమ స్థానికంగా ఉన్నప్పుడు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కింద ఆ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సి ఉంటుంది. కానీ, ఈ పేపర్ బోర్డు యాజమాన్యం అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్లు పాడవుతున్నా, డ్రైనేజీలు






నిండిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడు. గతంలో 'పల్లె ప్రగతి', ఇప్పుడు 'పట్టణ ప్రగతి' కార్యక్రమాలకు ఈ సంస్థ ఎంత సహకరించింది? ఇప్పటివరకు వీరు చెల్లించిన పన్నులు ఎంత? అన్న వివరాలపై 'నవతరం' ఆరా తీస్తోంది.

**మున్సిపల్ కమిషనర్.. మీరేమంటారు?**

పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత పాత ఫైళ్లను వెలికితీయాల్సిన బాధ్యత కమిషనర్ పై ఉంది. అనుమతులు లేని భవనాలపై చర్యలు ఎప్పుడు? బకాయి ఉన్న పన్నుల వసూలు




ఎప్పుడు? నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై 'బుల్డోజర్' ఎప్పుడు నడుస్తుంది? అని అశ్వారావుపేట ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

-రాబోయే సంచికలో మరిన్ని ఆధారాలతో మీ నవతరం

"సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరాం, అధికారులు స్పందించకుంటే న్యాయపోరాటం చేస్తాం"

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com